
నారయ్య నిరాహార దీక్ష
తాళ్ళూరు
నాగేశ్వరరావు

బస్తీమీద సవాల్ చేయదగ్గ మనిషి ఛేర్మన్ గారు తయన్ను అరచేతిలో అరటిపండ లాగ ఆడించ గల అధికారిణి ఆయనగారి భార్యామణి "లక్ష జనాభా గల ఈ బస్తీకి నేనుంటేనే చక్రవర్తిని నేనే" అని చేర్మన్‌గారు అనుకుంటే, ఆ చక్రవర్తికి ముక్కుతాడులాంటిది తను అని ఆవిడ అనుకోవడంలో ఆశ్చర్య మేమీలేదు వీళ్ళిద్దరూ వైకుంఠయాత్ర కోసం తయారౌతుండగా ఎక్కిరించుకోడానికి ఆన చెలి వంటే కారణమని నారయ్య అనుకోవడంలో కూడా మరి అబ్బురం లేదు

అరవై యేళ్ళ పండు వయస్సులో, పస్పర పనసకాయ రంగులో, కొంగ ముక్కుతో, కోతి కళ్ళతో, కుచ్చు మీసాలతో, పొందూరు ఖద్దరు దుస్తులతో ఛేర్మన్‌గారు పెరుములి బస్తా బరువుంటే అంతకు అయిదేళ్ళ తక్కువ వయస్సులో, మేలిమి బంగారు రంగులో, సూదిముక్కుతో సోగ కళ్ళతో, సొగసైన కంఠంతో, కంచి పట్టు దుస్తులతో ఛేర్మన్‌గారి భార్య ఎంపెదార బస్తా బరువున్నది ఈ రెండు బస్తాలనూ మించిన బరువు వంట మనిషి నారయ్యది రెండేళ్ళక్రితం దూది ఏకులా ఆ ఇంట్లో ప్రవేశించి, ఇప్పుడు దుక్క ముక్కలా తయారైనాడు

ఆ సాయంత్రం— సూర్యుడు పడమటి దిక్కున దిగజారుతున్నాడు మెత్తని తెల్లని ఎండ పచ్చగిల్లుతోంది కొబ్బరి చెట్ల నీడలు పొడుగ్గా పెరిగి పోతున్నాయి మేడముందు గార్డెన్‌లో రంగు రంగుల పువ్వులన్నీ టింగురంగా నవ్వుతున్నాయి వాటి మధ్య ఛేర్మన్‌గారు ప్రేం కుర్చీలో కూర్చుని పిల్లవ యుపుర్ని ఫలహారం చేస్తూ పేపరు చదువుకుంటున్నారు ఆ వేళప్పుడు నారయ్యను వంట గదిలోంచి బయటకు విసరి వేసింది ఛేర్మన్‌గారి సతీమణి పుచ్చు వంకాయను విసరి వేసినట్టుగ

చేర్మన్‌గారు పేపర్లోంచి మొహం తప్పించి విసుక్కున చూశారు, మెత్తని తెల్లని ఎండ మరీ తెల్లమొహం వేసింది పడమటి దిక్కున దిగజారే సూర్యుడు క్షణం సేపు నిలబడి చూశాడు కొబ్బరి చెట్ల నీడలు క్షణంలో సగం సేపు స్తంభించాయి గార్డెన్‌లోని రంగు రంగుల పువ్వులన్నీ నవ్వడం నిలిపివేశాయి ప్రేంకుర్చీ ప్రక్కచూపులు చూసింది

"ఛీ! వెధవా! మళ్ళీ ఇంట్లో అడుగుపెట్టావా నీ ఎముకల్లో సున్నం రాలుస్తాను ఈ దొంగపని ఎన్నాళ్ళనుంచి సాగిస్తున్నావ్?" అంటూ ఛేర్మన్ గారి ధర్మపత్ని నారయ్య మాటా మాత్రమైనా అనటానికి మారెడు ఎదంగా విసిరి కొట్టింది

ఆ మాటా మూటెను చంక నెట్టుకొని, జుత్తు ముడిని బిగించి, లోపల్ని పెడకు గోలుగా కట్టుకొని పరచరలాడుతూ బయటి కెళ్ళాడు నారయ్య నన్ను ఉద్యోగంలోంచి తీసి వేయడానికి మీకేమి అధికారం ఉన్నదనుకుంటూ

"ఏం జరిగిందే సుందరం?" అన్నాడు ఛేర్మన్ గారు కుచ్చు మీసాల్ని విలాసంగా సవరిస్తూ. — "ఇంకా ఏం జరగాలి! వాడొట్టి దొంగ వెధవ. కూరగాయల్లో కమీషన్ కొడుతున్నాడు బంగాళా దుంపలు కిలో రూపాయిన్నర అన్నాడు. బెండ కాయలు కిలో రూపాయి అరవై పైసలన్నాడు వంకాయలు కిలో రూపాయి పావలా అన్నాడు నేను ఫోను చేసి కనుక్కుంటే— బంగాళాదుంపలు కిలో రూపాయీ, బెండకాయలు రూపాయి పది పైసలూ, వంకాయలు రూపాయీ! ఇట్లా ఎన్నాళ్ళ నుంచి కాజేస్తున్నాడో! ఇంట్లో వంట సరుకులు కూడా కట్టె పుల్లల్లా తరిగిపోతున్నాయి కిలో జీడిపప్పు వారం రోజులు రావడం లేదు కిలో పంచదార మూడు రోజులు రావడం లేదు బియ్యం, ఉప్పులూ, పప్పులూ అన్నీ ముందుగానే అయిపోతున్నాయి. వీడేదో మూరు బేరం పెట్టి మన కళ్ళల్లో కొత్తకారం కొడుతున్నాడు. ఇంకా ఈ దొంగ వెధవ మన ఇంట్లో వుంటే ఇల్లు వేలానికి రాక తప్పదు అందుచేతనే వెధవను బయటికి వెళ్ళగొట్టాను" అన్నది ఛేర్మన్‌గారి చిన్నది గసలు పెడుతూ

ఛేర్మన్‌గారు ఆవిడ చేసిన పనికి ఆమోదముద్ర వేస్తున్నట్టుగా చిన్నగా నవ్వి వూరుకున్నారు

ఇంకా— సూర్యుడు పడమటి దిక్కున పాంతం నిష్క్రమించ లేదు ఎండపొడలు జరగడం మాన లేదు గార్డెన్‌లో ప్రేంకుర్చీల్లో ఛేర్మన్‌గారూ, ఆయన భార్యగారూ కూర్చునే ఉన్నారు ఛేర్మన్ గారి మేడ ముందు నుంచి చైనావాళ్ళు తుపాకులు పేల్చినట్టుగా ఒక్కసారి నినాదాలు వినిపించాయి.

"ఛేర్మన్‌గారి అధికార దౌర్జన్యం నశించాలి"

"ఛేర్మన్‌గారి అన్యాయాన్ని అరికట్టాలి"

"నారయ్యను మళ్ళీ పనిలోకి చేర్చుకోవాలి"

"వంట మనుషుల హక్కుల్ని కాపాడాలి"

"నారయ్యకూ జై"

చెట్టంత మనిషి చేర్మన్‌గారు చెక్క తుపాకీ లాగ ఎగిరి పడ్డాడు. అలివేణి బానలాంటి ఆయన భార్య నీటి బుడగలాగ నీరసపడి పోయింది

మేడముందు ఎండపైన ప్రహరీగోడ ఉంది ఆ గోడకు ఒకటే పెద్ద గేటు ఉంది ఆ గేటు ముందు నారయ్యా, మరి పదమూడు మంది వంట వాళ్ళూ నిలబడ్డారు భారీ ఎత్తున గోల ప్రారంభించారు

"వెధవ మొహాలు పిచ్చి బుద్ధులు. గోల చేస్తే వాడికి మళ్ళీ ఉద్యోగం యిస్తానా? కాకుల్లా అరిచి అరిచి కొంగల్లా వాలిపోతారు" అన్నాడు ఛేర్మన్‌గారు విహాసం మువ్వుకున్నంత తేలిగ్గా.

"వాగి వాగి గొంతునొప్పి పుట్టి వాళ్ళేపోతారు ఫస్తే మనం వాణ్ణి ఇంట్లోకి అడుగుపెట్టనివ్వొద్దు" అన్నది చేర్మన్‌గారి భార్యారత్నం గరిట పట్టే చేతిని గాలిలో ఆడిస్తూ

ఛేర్మన్‌గారి మేడ గేటుముందు జనం ఎక్కువయ్యారు మునిమాపు ముదిరే వేళకు ఆపట్టణ వంటమనుషుల సంఘానికి చెందిన సభ్యులంతా ఏవంటగదిలో పనివి ఆవంటగదిలో వదిలేసి, ఫోనుల మీద కబురు అందుకుని, అర్ధగంటలో రెక్కలు కట్టుకుని అక్కడకొచ్చి వాలారు. ఆపట్టణ వంట మనుషుల సంఘానికి నారయ్యే ప్రెసిడెంటు ఆ ప్రెసిడెంటుకు జరిగిన అన్యాయానికీ, అక్రమానికీ, అవమానానికీ ఏ సభ్యుడు సహించ గలడు? కాబట్టి ఆ అసోసియేషన్‌కు చెందిన ముప్పైముగ్గురు వంటొచ్చిన మగవాళ్ళంతా ఒక్కమాటమీద నిలబడి, ఒక్క బాటలో నడవాలని నిశ్చయించుకుని, గేటుముందు గగ్గోలు పెట్ట సాగారు

ఛేర్మన్ గారికి ఖద్దరు లాల్చీ క్రింద చెమటపుడు గులాం, చలిచీమలూ, తోక దోమలూ మొదలైన పురుగుజాతి బారులు తీర్చి ప్రాకినట్టై, ఫోను తీశారు ఎస్. ఇనస్పెక్టరును పిలవడానికి

"ఆ! మీదంతా చోద్యమండీ! పిచ్చుకమీద బ్రహ్మాస్త్ర మన్నట్టు యీ మాత్రం దానికి ఎర్ర బుట్టల సహాయం కావాలా? వెధవలు తోక కుక్కల్లా అరిచి అరిచి గొంతు నొప్పి చేసి వాళ్ళే తోకలు ముడుచుకు పోతారు" అన్నారి ఛేర్మన్ గారి సహధర్మ చారిణి, వొంటిమీద వాలినగుడ్డి ఈగను తోలినట్టు

భార్య సలహాను పాటించి ఛేర్మను గారు ఫోను క్రింద బెట్టారు

ఆర్రాత్రి ఎనిమిది గంటలకు పట్టణ వంట మను షుల సంఘంవారి ఆందోళనా, అల్లరీ జడివాన కురిసి పాడివెన్నెల కాసినట్టు సద్దు మణిగింది

"కుక్కలు అలిసి పోయాయి" అనుకున్నాడు ఛేర్మన్ గారు

"కుక్కలు తోక ముడత వేశాయి" అనుకుంది ఛేర్మన్‌గారి అర్ధాంగి

కాని కుక్కలు అలిసి పోలేదనీ, తోక ముడవ లేదనీ మరునాడు ఉదయం ఎనిమిది గంటలకు ఛేర్మన్ గారికీ, ఆయన అర్ధాంగి గారికీ తేట తెల్లంగా తెలియ వచ్చింది నారయ్యా మూలా కొత్త పన్నాగం పన్నింది ఆందోళనా, అలజడి కొత్త దార్లు తొక్కాయి

ఛేర్మన్‌గారి మేడగేటు దురాగ్గా మ్యూనిసిపాలిటీ వారి రోడ్డు మీద పెద్ద పందిరి వేసి నాన్నాడి ఈ సెట్టు సుట్టూ ఖాళీ దేశముంది అఖాళీ ప్రదేశంలో కతాచిత్తు వడకుక్కలా, కొత్త చెప్పుగాళ్ళూ, ఎదురింటి వాళ్ళ గోడలూ వుండటం కద్దు ఆరోజు ఆ ఖాళీ ప్రదేశం నిగనిగ వుండటం వల్ల అందులో ఓ చిన్న పాక వెలిసింది నాలుగు గొంతుల పాటి పైన మూడు నాలుగ తొంగులు అడ్డంగా వేసి, వాటిపైన పసిపి గోతాల పేలికలు కప్పి, ఓ అట్టముక్క గోర్చి తగిలించాడు తాటికాయంత అక్షరాలతో ఛేర్మన్‌గారి దౌర్జన్యానికి నిరసనగా నారయ్య నిరాహారదీక్ష" మరి కొన్ని బోర్డులు కూడా పాక చుట్టుకు ప్రేలాడ గట్టారు ఆబోర్డు లేమిటంటే "నారయ్యను వెంటనే పనిలోకి చేర్చుకోవాలి" "వంటమనుషుల హక్కుల్ని గుర్తించి, గౌరవించాలి" "దేశానికి వంటు మనుషుల సేవ అపారమైనది"

పాకలో ఒంత వెత్త పేసి, దానిపైన తెల్లటి దుప్పటి కప్పి, అప్పుటినుంచి నారయ్య బోర్లా పెట్టి వేసి ఉన్నార్చున్నాడు. నీటి ఎద్దుగొంటె కొంగవాలు

అంటూ ఛేర్మన్‌గారి కళత్రం కాఫీ రాగంలో దీర్ఘం తీసింది.

ఛేర్మన్ గారు గుండె ధైర్యానికి అర్జీ పడేసి, గమ్మున కూర్చున్నారు. గుండెను గుప్పెట్లో పెట్టుకుని భార్యమాట జవదాటే దమ్ముగానీ, రొమ్ముగానీ ఆయనకు లేవు. ఆయనపని నిజంగా ఎట్లావుందంటే అడకత్తెరలో పోక అంటారే, అట్లా ఉంది అక్షరాలా!

ఆరోజు సూర్యుడు పడమటి దిక్కు మొహం చూడగానే పట్టణంలో పెద్ద ఉరేగింపు బయలుదేరింది. అందులో పట్టణంలోని వంటవాళ్ళూ, సానుభూతిపరులూ, సలహాదారులూ, సహాయకులూ మొదలైన వారంతా పాల్గొన్నారు. కేకలతో, అరుపులతో, నినాదాలతో సందడి సందడి చేశారు. ఒక్కొక్క వంటవాడూ ఒక్కొక్క అట్లముక్క చేతబట్టుకున్నాడు— చేర్మన్‌గారి అన్యాయాన్నీ, దౌర్జన్యాన్నీ బట్టబయలు చేస్తూ, ఊరేగింపు అనంతరం చేర్మన్ గారి మేడ ముందు వేపచెట్టు క్రింద, నారయ్య నిరాహార దీక్ష పూనిన పాక దగ్గర గొప్ప బహిరంగసభ చేయబడింది. ఆ సభలో, మ్యునిసిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష సభ్యుల నాయకుడూ, సంజకెంజాయ రంగు జెండా ప్రతినిధీ, చుక్క పార్టీ సభ్యుడూ, అధికారం కోల్పోయిన ఓ అనధికారీ, కాఫీనీళ్ల కోసం కలంపట్టిన ఓ జర్నలిస్టూ, సిగిరెట్టు పెక్కెల కోసం నాటకాల్లో చిన్నవేషాలేసే ఓ పాతనటుడూ, పట్టణ వంట మనుషుల సంఘపు కార్యదర్శి మాట్లాడారు— నారయ్య నిరాహారదీక్షను సమర్థిస్తూ, హక్కుల కోసం వాళ్ల పోరాటాన్ని బలపరుస్తూ, ఛేర్మన్‌గారి అక్రమ ప్రవర్తననూ, అన్యాయపు చర్యనూ, అధికార దౌర్జన్యాన్నీ, ముక్కలుగా, చెక్కలుగా ఖండిస్తూ, విలువ్వా, నారయ్యను వెంటనే పనిలోకి చేర్చుకోవాలని హెచ్చరిస్తూ, లేనిపక్షాన రాబోవు పరిణామాల్ని ఉగ్గడిస్తూ, ఆ సభకే హాసిని ప్రసంగాలన్నీ ఛేర్మనుగారూ, ఆయన శ్రీమతీ మేడ దిగకుండానే మాట పొల్లుపోకుండా, విస్ఫురత్పుచాత్రతాం ప్రమీలా ఆస్వాదితబాధగావిన్నారు.

ఛేర్మన్‌గారు చిక్రంలో చిక్కుకున్న పిట్టలాగ గిలగిల కొట్టుకుని విలవిల్లాడిపోయారు. కాని చేర్మన్‌గారి శ్రీమతి మటుకు చెక్కు చెదరలేదు పట్టు విడువలేదు.

మరునాడు వార్తాపత్రికల్లో నారయ్య నిరాహార దీక్ష వివరాలూ, సభలోని విశేషాలూ వచ్చాయి.

ఛేర్మన్‌గారికి ఒంటి మీద గుడ్డలు నిలువలేదు. తన పేరూ పూరూ ఆ రకంగా దేశం మీదకు ప్రాకడం ఇష్టంలేదు. మేకపోతు గాంభీర్యమంతా జారిపోయి ఒట్టి మేకలాగ మెత్తబడ్డాడు. కాని ఆయన భార్య మటుకు మరమేక లాగ బిర్రబిగుసుకునే ఉంది!

ఆమరునాడు కూడా పట్టణ వంట మనుష్యులు సంఘ సభ్యులంతా సమ్మె చేశారు. టవున్లో వున్న ఆఫీసర్లంతా మళ్లీ ఫోనులో చేర్మన్‌గారి చెవిలో బూజును దులిపారు. ఛేర్మన్‌గారి పార్టీ మనుషులూ, స్నేహితులూ, శ్రేయోభిలాషులూ, సానుభూతిపరులూ అంతా వ్యవహార పరిస్థితుల తీవ్రతను తెలియజేశారు.

చేర్మన్‌గారి గుండె నీటిలో పడ్డ ఉప్పు గడ్డయ్యింది. కాని చేర్మన్‌గారి భార్య గుండె నల్లరాతి బండ లాగానే ఉండిపోయింది.

ఆ రాత్రి తొమ్మిది గంటలకు ఛేర్మన్‌గారు కొండ దిగారు—తన భార్య కొండ పైనే కూర్చున్నా. మరి తప్పలేదు. ఛేర్మన్‌గారు తను ఛేర్మన్ గా వడానికి ముఖ్యంగా సహాయపడిన వ్యక్తుల్లో ఓ మంత్రిగారు రున్నారు. ఆరోజు రాత్రి తొమ్మిది గంటలకు మంత్రిగారి దగ్గర్నుంచి ఛేర్మన్‌గారికి ఫోను వచ్చింది. ఆ ఫోనులో మంత్రిగారు తారక మంత్రం బోధించారు. దాని ప్రకారం ఛేర్మన్‌గారు వెనుక చూపు చూడక తప్పలేదు. అది ఎలా జరిగిందంటే హైద్రాబాద్‌లో మంత్రిగారి ఇంట్లో హెడ్‌కుక్కు నారయ్యకు దగ్గర చుట్టం. అతగాడు మంత్రిగారి కాళ్ళూ గడ్డమూ పట్టుకొని ఆవిధంగా ఛేర్మన్‌గారికి ఫోను చేయించాడు.

ఆరాత్రి పదకొండు గంటలకు ఛేర్మన్‌గారు నారయ్యను ఇంటికి పిలిపించారు. నారయ్య ఎగిరి గంతేసి వచ్చాడు. అతనికి వత్తాసుగా మరి ఇద్దరు వంట మనుషులు కూడా వచ్చారు.

"నారయ్యా! అయిందేదో అయిపోయింది. రేపట్నుంచీ పనిలోకి రా" అన్నాడు ఛేర్మన్‌గారు మొహాన్ని కాశీ చెంబంత చిన్నది చేసికుని.

ఛేర్మన్‌గారి భార్య మొహంపై ముక్కుజొన్న గింజలు పేలాలుగా పేలాయి.

"అంతకంటేనా బాబూ!" అన్నాడు నారయ్య సంతోషంతో ఆకాశంలో సగానికి ఎగిరి.

ఆమరునాడు నారయ్య నిరాహార దీక్షా విరమణ చేసి ఛేర్మన్‌గారి మేడలో అడుగుపెట్టాడు.

వంట మనుష్యుల సమ్మె కూడా విరమించడం జరిగింది. అందరూ తమ తమ యజమానుల గృహాల్లో చిరునవ్వుల్ని చిలుకరిస్తూ చేరారు.

పట్టణ వంట మనుష్యుల సంఘంవారు తమ విజయానికి గర్వంగా తల ఎత్తుకు తిరిగారు. ఒక్క మీద సవాల్ చేయదగ్గ మనిషిని చిత్తుగా ఓడించడం మరి మాటలా?

ఈ కథ యింతటితో అయిపోయినట్లే'— అనుకున్నాడు నారయ్య. పట్టణ వంట మనుష్యుల సంఘపు సభ్యులు కూడా అట్లానే అనుకున్నారు.

కాని ఛేర్మన్‌గారు అట్లా అనుకోలేదు. ఛేర్మన్‌గారి భార్య అంతకంటె పదిరెట్లు ఎక్కువగా అట్లా అనుకోలేదు. తను లొంగిపోయినట్టూ, ఓడిపోయినట్టూ, నలుగురి నగుబాటుకూ గురియైనట్టూ, ఛేర్మన్‌గారు ముప్పాతిక మువ్వీసం అవమానాన్ని భరించలేకపోగా, ఛేర్మన్‌గారి భార్య ఏమాత్రం సహించలేకపోయింది. ఆవిడ గుండెలో ప్రతీకార జ్వాలలు గాడిపొయ్యి మంటల్లాగానే చెలరేగుతున్నాయి.

ఆ జ్వాలల తీవ్రతకు వారంరోజుల్లోనే నారయ్య బలిగాక తప్పలేదు. అదెట్లా జరిగిందంటే, ఓ సాయంత్రం ఛేర్మన్‌గారి భార్య తాలూకు, ముత్యాల నెక్లెసు అద్దాల బీరువాల్లో అమాంతంగా పట్టపగలే మాయమైంది. బయటనుంచి ఏదొంగా రాలేదు. ఇంట్లోనే ఓ దొంగ తీశాడు. ఆదొంగ నారయ్యేనని రూఢిపర్చడానికి తగిన సాక్ష్యాన్ని ఛేర్మన్‌గారి భార్య పోలీసులకు దాఖలా పర్చింది. తోడేలుకు మేకపిల్ల చిక్కినట్టుగా యస్సై నాయుడికి నారయ్య చిక్కాడు. చేతులకు బేడీలు తగిలించి నారయ్యను కటకటాల వెనుక కాపురం చేయమన్నారు.

"నేనే పాపమూ ఎరుగను బాబూ! ఇది అన్యాయం అక్రమం ఘోరం. దారుణం!" అంటూ నారయ్య నెత్తీనోరూ బాదుకున్నాడు.

"మరి ఆ నెక్లెసు నీ సంచిలో ఎట్లా దాక్కున్నది?" అన్నాడు హెడ్డు లాఠీతో నారయ్య పక్కటెముకల్ని పూజ చేస్తూ.

"అది నాకు తెలియదు బాబూ! ఎవరో దుర్మార్గులు నాపై కక్ష బట్టి చేసిన పని బాబూ!" అంటూ నారయ్య భోరున ఏడ్చాడు దెబ్బల బాధకు ఓర్చుకోలేక.

యస్సై నాయుడు నిండుగా నవ్వాడు. ఆ నవ్వు వెనుక ఛేర్మన్‌గారి చిరునవ్వు బలం ఉంది. ఛేర్మన్‌గారి చిరునవ్వుకు ఆ బలం రావడానికి ఆయన భార్యే కారణమని వేరే చెప్పాలా?

ఈ కథ ఇక ముగిసినట్లే!

ప్రశాంతంగా, నిశ్చలంగా వున్న చెరువులో ఓ గులకరాయి వేస్తే— చెరువులో నీళ్లన్నీ అలలు అలలుగా చెదిరిపోతాయి. కాని అంతమాత్రంచేత ఆ చెరువుకు కలిగే చెరుపేముంటుంది? గులకరాయి చెరువులో మునిగిపోవాల్సిందే గదా!

